జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

ఆదివారం | 19 | జనవరి | 2025 ◆ పేజీలు : 7


## ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



*నిర్మల్ అర్బన్ జనవరి 18 ( ప్రజాజ్యోతి )*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నరైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మిగతా 2 లో...







గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18 (ప్రజా జ్యోతి )*

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభు త్వం స్పష్టం చేసింది. రేషన్ కా ర్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అం దిస్తామని ప్రకటించారు. ఇందు లో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖా స్తులను స్వీకరించడంతో పా టు ప్రజాపాలనలో వచ్చిన దర ఖాస్తులను కూడా పరిశీలించా లని కలెక్టర్లకు స్పష్టమైన ఆదే శాలు జారిచేసింది. ప్రస్తుతం ప్ర చారంలో ఉన్న రేషన్ కార్డ్ ల ల బ్ధిదారుల జాబిత కుల గణ న (సామిజిక ) సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇం ది రమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా. బి. ఆర్. అంబేద్కర్ సచివాలయం నుం డి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవె న్యూ, గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రా ష్ట్ర నీటిపారుదల, పౌర సరఫ రాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమా రి విడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ లో జిల్లా పాలనాధికారి రా జర్షి షా , అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్ మర్మట్ , ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ సీఈఓ జితేందర్, drdo రవీందర్, సివిల్ సప్లై, వహీద్, డిఏఓ శ్రీధర్, తది త రులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా

మిగతా 2 లో...

## ఓటు లాంటిది ఇంకొకటి లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



*నస్పూర్ కలెక్టరేట్, జనవరి 18 (ప్రజాజ్యోతి ):*

జనవరి 25వ తేదీన 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుక లను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధి కారి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలి పారు. 15వ జాతీయ ఓటరు దినోత్స వంలో "ఓటు లాంటిది ఇంకొకటి లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినా దంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార

మిగతా 2 లో...

జాబితాలో పేరు లేని వారి పరిస్థితి ఏమిటి? ఆందోళన

మార్పులు చేర్పులకు అవకాశం ఎప్పుడో?

ప్రతి పథకానికి రేషన్ కార్ ప్రామాణికంతో పరేషాన్

కార్డులు లేక కొన్ని పథకాలకు దూరమవుతున్న ప్రజానీకం

ప్రజా ప్రభుత్వం అర్హులైన అందరికీ అందించాలి

సవరణలకు నోచుకోని లబ్ధిదారులు

పథకాలకు దూరమవుతున్న పేదలు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

పాత వాటిలో చేర్పులు ఎప్పుడు?

# రేషన్ కార్డులు... కొందరికేనా?

*బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి )*

గత ప్రభుత్వం రేషన్ కార్డుల జారీలో అలసత్వం. నేడు ప్రజా ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు అంద రికీ రేషన్ కార్డులు అందించాలని ఉద్దేశంతో శ్రీకారం చుట్టి భుజాన వేసుకుంది. ఏదేమైనా ప్రతి పథకానికి రేషన్ కార్డు ప్రామాణికంతో పలు బ్రత కాలకు లబ్ధిదారులు దూరమవుతున్నారు. రేషన్ కార్డులు లేక ఆహార భద్రత పథకాన్ని కూడా అందుకోలేక అల్లాడిపోతున్న ప్రజానీకం. ఇప్ప టికే గ్రామాల్లో జాబితాలు సిద్ధం చేసి



మిగతా 2 లో...

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

## రేషన్ కార్డులు కొందరికేనా?

(మొదటి పేజీ తరువాయి...)

విడుదల చేస్తున్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురవుతున్నారు. కొత్తగా పెళ్లయిన వారి చేర్పులు లేక అగమ్య గోచరంగా తయారైంది. ప్రతి పథకానికి రేషన్ కార్డులే ప్రామాణికంతో అనేక పథకాలకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నది. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు. సవరణలకు అవకాశం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్

రేషన్ కార్డుల విషయమై ప్రజా జ్యోతి వివరణ కోరగా జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కార్డు లేనివారికి నూతనంగా అప్లై చేసుకోవడానికి వీలుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చూస్తామని తెలిపారు. రేషన్ కార్డుల పై ఏమైనా అనుమానాలు ఉంటే క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి అధికారుల చేత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.



ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు యమ రాజేశ్వర్ బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామ నివాసి గత ప్రభుత్వం రేషన్ కార్డు అందించలేదు. నేడు అయినా ఈ ప్రజా పాలన ప్రభుత్వం నూతన రేషన్ కార్డు అందించి పుణ్యం కట్టుకోవాలని కోరుతున్నారు. ప్రతి పథకానికి రేషన్‌కార్డు ప్రామాణికంతో అనేక పథకాలకు దూరమయ్యారని వాపోయారు. నూతన జాబితాను విడుదల చేసిన దానిలో పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నత విద్యను అభ్యసించి బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తూ కిరాణా కొట్టును నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నానని, నూతన రేషన్ కార్డును ఇప్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు. కార్డు లేక ఎన్నో పథకాలకు దూరమయ్యానని, ఇకనైనా మేలుకొని తన లాంటి అర్హులైన వికాలాంగులకు రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి...)

మంత్రులు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా నా లుగు సంక్షేమ పథకాలకు శ్రీకా రం చుట్టబోతుందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21నుండి 24వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, MDO కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 –24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

### గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి - సి.ఎస్. శాంతి కుమారి

ఈనెల 21వతేదీ నుండి 24వతేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీలో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని, ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## ఓటు లాంటిది ఇంకొకటి లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను

(మొదటి పేజీ తరువాయి...)

మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఆడియో, వీడియో సందేశాల ద్వారా ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు వారి కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేసి సంబంధిత సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారిని సన్మానించి, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్ , పోస్టల్ బ్యాలెట్ , పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

## ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలించారు. శనివారం కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఆస్పత్రిలోని అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. డ్రగ్స్ స్టోర్ రూమ్ ని పరిశీలించి గడువు తీరిన మందులను వెంటనే తీసివేయాలని రికార్డులలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం పౌర సేవా కేంద్రం, మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ అజీజ్, తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*




ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం ఈ నెల 20న జరిగే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 26న అమలు చేయను న్న నాలుగు పథకాల పై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేపడుతున్న సందర్భంగా వచ్చే సోమవారం ప్రజవాణిని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు, అర్జీదారులు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని కోరా రు.

# మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

**– జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

*నస్పూర్ కలెక్టరేట్, జనవరి 18 (ప్రజాజ్యోతి ):*

పోటీపరీక్షలకుసన్నద్ధంఅయ్యేనిరుద్యోగయువతకు ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం కొరకు అభ్యర్థుల దరఖాస్తు గడువును ఫిబ్రవరి 15వ తేదీ వరకు పొడిగించడంజరిగిందని జిల్లామైనార్టీసంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్–1, 2, 3, 4, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులతో 4 నెలల ఉచిత



ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని, అర్హులైనఅభ్యర్థులనుండిదరఖాస్తులుస్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు ) తమ దరఖాస్తు తో అవసరమైన ధృవపత్రాలు జతపరిచి ఫిబ్రవరి 15వ తేదీలోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయా ల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్–5లో గలజిల్లామైనారిటీసంక్షేమ శాఖకార్యాలయంలోపనివేళలయందుఅందించాలనితెలిపారు. ఇతరవివరాలకు 9705912145నంబర్ లోసం ప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మాలి సంఘం నాయకులకు ఘన సన్మానం

*కౌటాల :జనవరి –18–2025 (ప్రజా జ్యోతి )*

కుమురంభీంజిల్లాకౌటాలమండలంలోనిమాలిసంఘంభవనంలోనూతనంగా గెలుపొందినమాలిసంఘంరాష్ట్రఅధ్యక్షులులెండుగురే శ్యామ్ రావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్, జిల్లా అధ్యక్షులు సండే వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి నికోడే గంగారం,ల ను కౌటాల మండల గ్రామ ప్రజలు ఘనంగా వారిని సన్మానించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యాంరావ్,మాట్లాడుతూ మాలి సంఘం రాష్ట్ర ఎన్నికల్లో నన్ను గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించిన ఈ ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటాను.మాలి కులస్తుల మొదటి లక్ష్యం ST–హోదా కోసం అహర్నిశలు కష్టపడుతా నా మాలి కులస్తుల కోసం ఎప్పుడు సకాలంలో అందుబాటులో ఉంటూ స్థానిక ఎలక్షన్లో వారికి అండగా అత్యధిక స్థానాలలో నా మాలి కులస్తులు ఉండేలా నేను కృషి చేస్తా వెనుకబడిన కులానికి నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తా అని చెప్పడం జరిగింది. రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్ మాట్లాడుతూ మాలి కులస్తులంతా ఏకమై ST–హోదా



కోసం గ్రామ గ్రామాల నుంచి తరలివచ్చి అనేక పోరాటాలు చేసి అయినా ఎస్టి హోదా సాధించుకోవాల్సిందే వెనుకబడిన మాలికులస్తుల స్థితిగతులను తెలుసుకొని అయినా రాష్ట్రప్రభుత్వం వెంటనే కొత్త GOఏర్పాటు చేసి అమలు చేయాలి అని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు ఆదే నాందేవ్ , సునులె ప్రదీప్, తాజా మాజీ సర్పంచ్ వశాఖ నిహారిక –జ్యోతి రావు, ఆదె శ్రీనివాస్, మోర్లె రమేష్, సెండే నాందేవ్, గోపి, నారాయణ, వెంకటి, రాము, ముక్తేశ్వర్, పాండురంగ, శ్రీకాంత్, సోమయ్య, మొండి, సంతోష్, శ్రీనివాస్, సతీష్, బాపురావు, భీమ్రావు, మరి వివిధ గ్రామాల గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అటవీ శాఖ స్థలం అక్రమణకుయత్రం

*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి )*

మంచిర్యాల జిల్లా ; బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం అచలాపూర్ గ్రామంలో 13 గుంటల భూమిని ఆక్రమించినందుకు శనివారం రోజున కలెక్టర్ ఆదేశాల మేరకు అటవీ శాఖ వారికి గతంలో కేటాయించడం జరిగిందని ఇందులో కొంతమంది ఆక్రమించి మామిడి తోటలు పెట్టడం జరిగింది ఇట్టి విషయంలో జిల్లాకలెక్టర్ఆదేశానుసారం నాయక్ తాసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి శాఖ మరియు అటవీశాఖ సౌజన్యంతో పోలీసు శాఖ బాధ్యత కల్పించగా ఇట్టి సర్వే నెంబర్ 972లో గుంటలో భూమిని స్వాధీనం చేసుకుని అందులో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నయా తాసిల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎజాజుద్దీన్



తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ ఆర్ అండ్ బి అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టడం కొరకు పాత్రికేయుల సమావేశం

*ప్రజాజ్యోతి న్యూస్: (కాఘజ్ నగర్ రూరల్ )*

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో కొమురం భీం జిల్లాలోని ఏకైక మున్సిపాలిటీ అయినా కాగజ్ నగర్ కు ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడంతో కాగజ్ నగర్ జర్నలిస్టులందరూ మీడియా సమావేశం నిర్వహించడం కోసం స్థలం మరియు భవనం లేకపోవడంతో మూడు నెలల కిందట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పేరుతో (259/2024)రిజిస్ట్రేషన్ చేయించారు అనంతరం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ మరియు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించారు. సబ్ కలెక్టర్ సకాలంలో స్పందించి భవనం కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలుపారు. వీరి ఆధ్వర్యంలో ప్రెస్క్లబ్ భవననిర్మాణం చేపడితే మాకు చిన్నతనంగా ఉంటుందని భావించిన మరో వర్గీయులు రిపోర్టర్స్ అందరికీ ఇళ్ల స్థలాలు మరియు ప్రెస్ క్లబ్ కావాలని సబ్ కలెక్టర్ కి విన్నవించారు గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయిస్తే అందులో కొందరికే కేటాయించారు కేటాయించిన స్థలాలను కొందరు అమ్ముకున్నారు వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇళ్ల స్థలాలు పట్టాలు కేటాయించినప్పటికీ గ్రూపు వర్గాలుగా ఏర్పడి కొందరి ఇళ్ల స్థలాలు కేటాయించగా ఆ స్థలాలను



అమ్ముకొని మళ్ళీ ఇళ్ల స్థలాలు కావాలని అభ్యర్థించడం హాస్యస్పదంగా ఉందని గతంలో వివిధ కేసులలో పట్టుబడిన సీనియర్ రిపోర్టర్స్ అయిన వారి పైన కూడా విచారణ జరిపి సరైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇప్పటికీ అప్పుడు కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టా పేపర్లు ఉన్నా వాటి పై అధికారులు విచారణ జరపాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వద్నాల వెంకన్న అధ్యక్షుడు కాంపెల్లి రతన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు సంబంధించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన పాత్రికేయులు ఈ సతీష్, రాజ నరసయ్య యూసఫ్ ఖాన్ వెండి అతికూరు రహమాన్ హర్షద్ అలీ నవకాంత్, ఏ రాజు, నిరంజన్, శశి, క డారి శ్రీనివాస్ ఈర్ల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ఇరు రాష్ట్రాల ప్రజలకు స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్



*నస్పూర్, జనవరి 18 (ప్రజాజ్యోతి ):*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులైన నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అని పెద్దపల్లి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి తలారి రాజు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట, బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగు ఇరు రాష్ట్రాలలో క్యాతిని నలుమూలల చాటాడని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గరిగంటి రాజయ్య, మాజీ తెలుగు యువత నాయకులు ఆవుల సుధాకర్, నాయకులు పెంటయ్య, మల్లయ్య, శ్రీనివాస్, బూరుగు సత్యనారాయణ, మిడిదొడ్డి మొండయ్య, వడ్లకొండ వెంకన్న, పోగుల కిష్టయ్య, మస్తాన్, వేమూర్ల కృష్ణ, నార్సాజీ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 309 వ సారి అన్నదానం




*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి )*

జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున 309వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 309వ సారి దాత పేరు తెలపడం ఇష్టం లేని గుప్త దాత జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఆడే సురేందర్, డోలి సుకుమార్, ఎగ్గలవు గురుస్వామి, సాయి ఈశ్వర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి )*



కన్నెపల్లి మండలం విగాం గ్రామానికి చెందిన జిల్లపల్లి విగ్నేష్ ను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించాడు, గ్రామానికి చెందిన కొందరు రాజకీయ కక్షలతో దాడి చితకబాధడంతో ఆయన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, శనివారం ఆస్పత్రికి వెళ్లి చిన్నయ్య అయినాను పరామర్శించారు, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రామకృష్ణాపూర్, జనవరి 18(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామకృష్ణాపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జవహర్ నగర్ లో నివాసం ఉండే కడమంచి భీమరా జు(70 )అనే విశ్రాంత సింగరేణి కార్మికుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. గత 13 సంవత్సరాల క్రితం తన భార్య చనిపోవడం వల్లన ఒంటరిగా ఉండి మానసికంగా కుంగిపోయె వాడని అన్నారు. జనవరి 18 శనివారం ఇంటి ముందు షెడ్ లో తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు.

## వంద పడకల దావాఖాన సూపర్డెంట్ గా కిరణ్ కుమారి




**బెల్లంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి )** బెల్లంపల్లి వంద పడకల దావాఖాన సూపర్డెంట్ గా కిరణ్ కుమారి నియామకమయ్యారు, ఈ మేరకు శనివారం సూపర్డెంట్ ఛాంబర్ లో ఆమె పదవి బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ పనిచేసిన డాక్టర్ రవి అనారోగ్యంతో సెలవు లొ ఉన్నారు, దీంతో దావఖానాలో సివిల్ సర్జరీ ప్రత్యేక వైద్యురాలు గైనకాలజిస్ట్ కిరణ్ కుమారి ని నియామకం చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేశారు.

## లక్ష్మీ వెంకటేశ్వర హోమ్ వరల్డ్ ప్రారంభం

**– పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

**– డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**





**మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 18 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ వేంకటేశ్వర హోమ్ వరల్డ్ ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు తో కలిసి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకులు , కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల గ్రామంలో బాలుడి దారుణ హత్య





**నిర్మల్ టౌన్ జనవరి,18(ప్రజాజ్యోతి )** నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామంలో శనివారం ఉదయం ఘోర సంఘటన వెలుగు చూసింది. 12 ఏళ్ల బాలుడి ప్రైవేటు పార్ట్స్ పై దాడి చేసి అతి దారుణంగా హత్య చేసారు. ఈ సంఘటన చిట్యాల గ్రామ శివారులోని చింతల చెరువు సమీపంలో చోటు చేసుకున్నది. బహిర్భూమికి వెళ్లిన గ్రామస్తులకు బాలుడి మృతదేహం కనిపించడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన అడిగెల ప్రశాంత్ (12) స్థానిక కల్లుబట్టీలో పనిచేస్తున్నాడు. గ్రామ శివారులోని చింతల చెరువు వద్ద ప్రశాంత్ హత్యకు గురయ్యాడు. నిందితులు బాలుడి ప్రైవేట్ పార్ట్స్ పై బండరాయితో బలంగా దాడి చేసి హత్య చేసారు. హత్య విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పీ జానకి షర్మిల సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో ఆధారాలు సేకరించారు. అన్ని కోణల్లో దర్యాప్తు ముమ్మరం చేసారు. సంఘటనస్థలంలో నిందితుల వేలిముద్రులు, ఇతర ఆధారాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. మృతుడి తల్లితో ఎస్పీ మాట్లాడి హత్యకు గల కారణాలు తెలుసుకున్నారు. తన కొడుకు అమాయకుడని, ఎవరు చంపారో, ఎందుకు చంపారో తెలియడంలేదని రోదిస్తూ తెలిపింది. నిందితులను త్వరలోనే పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని ఎస్పీ తెలిపారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## బాసరలో పోలీసుల మానవత్వం... భేష్ అనిపించుకుంటున్న బాసర పోలీసులు

**జిల్లా ఎస్పి జానకి ఆదేశాలతో బాసర బ్రిడ్జి పై ఎల్లపుడు ప్రత్యేక నిఘతో మరో ప్రాణాన్ని కాపాడిన బాసర బ్లూ కోర్ట్ సిబ్బంది...**

**నిజామాబాదు జిల్లా కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ విట్టల్ సంతోష్ అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది తన ఆటోలోనే బాసర బ్రిడ్జి కి చేరుకున్న వైనం...**

**స్నాన ఘట్టాల వద్ద ఆటో లోనే కూర్చుని సూసైడ్ నోట్ రాసుకుంటుండగా గమనించిన బ్లూకోట్ పోలీసు సిబ్బంది ప్రమోద్, గగన్.**

**నిర్మల్ అర్బన్ జనవరి 18 ( ప్రజాజ్యోతి )** సూసైడ్ నోట్ ని స్వాధీనపరుచుకొని ఆటో డ్రైవర్ సంతోష్ ను అదుపులోకి తీసుకోవడం కుటుంబ సభ్యులకు అప్పగించి అతని కుటుంబీకులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం బాధితుడు విఠల్ సంతోష్ ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు బాసర ఎస్సై గణేష్ ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్, భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్ , ముధోల్ సిఐ మల్లేష్ అభినందించారు.

## నవోదయ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖాదికారి



**నిర్మల్ టౌన్ జనవరి,18(ప్రజాజ్యోతి )** నిర్మల్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న విధానాన్ని జిల్లా విద్యాధికారి రామా రావు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే నవోదయ పరీక్షకు జిల్లాలో నిర్మల్ లో 3, భైంసాలో 3 కేంద్రాలు కేటాయించామని, ఈ 6 కేంద్రాలలో 1479 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొత్తం 1310 మంది పరీక్షకు హాజరయ్యారని, 169 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న తీరును అన్నీ గదులు తిరిగి, తనిఖీ చేశారు. పరీక్ష అనంతరం ,పరీక్షలో విద్యార్థుల విజయాన్ని కోరుతూ, వారితో ఫోటోలు దిగారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్**



**నిర్మల్ టౌన్ జనవరి,18(ప్రజాజ్యోతి )** నిర్మల్ పట్టణంలో స్వయం సహాయక సంఘాలు అభివృద్ధిలో ముందుండాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు.. మహిళల ద్వారా నిత్యావసరాలు అయినా డిటర్జెంట్, ఫ్లోర్ క్లీనర్, టాయిలెట్ క్లీనర్ లాంటి వస్తువులు తయారు కేంద్రాన్ని సంఘ మహిళలతో కలిసి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ శనివారం ప్రారంభించారు. ప్రోడక్ట్స్ తయారు చేయు సంబంధిత యంత్రాన్ని బటన్ వేసి స్టార్ట్ చేశారు. అనంతరం వారిని అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.. స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ వసతులు కల్పించాలని అధికారులను కోరారు.. ఇలాంటి శిక్షణలు ఇడిఐఐ సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుభాష్, ఇడిఐఐ సంస్థ ప్రతినిధులు అలేఖ్య, రవి, దేవేందర్ లతో పాటు మెప్మా సిబ్బంది ఆర్పీలు, పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేత



**బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి )** బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు శనివారం వివేకానంద యూత్ సభ్యులు 5వేల విలువగల మైక్ సెట్ ను అందించారు. దీంతో పాఠశాల సిబ్బంది యూత్ సభ్యుల ఉదార మంచి మనసుకు అభినందించారు. అలాగే వీరిలా విరాళం అందించేవారు మరింతగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని పాఠశాల సిబ్బంది కోరారు. ముఖ్యంగా గ్రామస్తులు వీరి సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వివేకనంద యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష



**బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి )** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో శనివారం నవోదయ పరీక్షలను పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షల నిర్వహణ అధికారి రమావత్ శ్రీనివాస్ ప్రిన్సిపల్ జి సంగీత వివరాలను తెలుపుతూ సెంటర్ లో మొత్తం విద్యార్థులు 271 కాగా, హాజరైన విద్యార్థులు 230 గైరాజరైన విద్యార్థుల సంఖ్య 41 మంది అని తెలిపారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలక తావు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగినట్లు పేర్కొన్నారు.

# బ్రహ్మకుమారి వ్యవస్థాపకులు బ్రహ్మ బాబా స్మృతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*



బ్రహ్మకుమారి వ్యవస్థాపకులు బ్రహ్మ బాబా స్మృతి దినోత్సవ వేడుకలను బ్రహ్మకుమారి విశ్వ విద్యాలయ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జోగు రామన్న ఈ వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది సనాతన దేవి దేవతల ధర్మ స్థాపనకు బ్ర హ్మ బాబా మొదట పునాది వే శారని కొనియాడారు. నేడు ఆ యన మార్గంలో బ్రహ్మకుమారి ఈ శ్వరీయ విద్యాలయం స్థా పించి ప్రతి ఒక్కరూ ఆత్మ పర మాత్మ దైవ చింతనలలో ఉం డేలా కృషి చేయడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమం లో నారాయ ణ, మెట్టు ప్రహ్లాద్, రేవతి అక్క, పుష్ప అక్క, అర్చ న, గీత, సరళ, ప్రేమ్ సింగ్ రా జారెడ్డి, బాబు బాయ్, దేవారెడ్డి గంగన్న, మెట్టుప్రహ్లాద్, ఇజ్జగి రి నారాయణ, చందాల రాజ న్న, బట్టు సతీష్, కొండ గణేష్, దమ్మపాల్, బుట్టి శివ, కలిమ్, ప్రశాంత్, రాగు, ఉగ్గేవిటల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రా మాలలో ఆనందోత్సాహాలు

### మాజీ మంత్రి జోగు రామన్న





*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రా మాలలో ఆనందోత్సహాలు నెల కొంటున్నాయని జోగు రామన్న హర్షం వ్యక్తం చేశారు. జైనథ్ మండలం దీపాయి గూడ గ్రా మంలో ఏర్పాటు చేసిన గోదా దేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతి థిగా మాజీమంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. గ్రామస్తులు డప్పులు, సంప్రదాయ వాయి ద్యాలతో పూల వర్షం కుర్పిస్తూ ఘన స్వాగతం పలికారు. మొ దట ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామస్తుల తో కలిసి అ న్నదాన ప్రసాదాన్ని స్వీకరించా రు. జోగు రామన్న కి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసం దర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రా మాలలో ఆనందం నెలకొంటుం దని జోగు రామన్న సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో చై తన్యం కనబడుతుందని, కలి సికట్టుగా ఉంటే ప్రతీ కార్యక్ర మం విజయవంతం అవుతుం దన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మి కతను పెంపొందించు కుం టూ భక్తి మార్గంలో ఉండడం మానసిక ప్రశాంతతతో పాటు వ్యక్తుల మధ్య మానసిక దృఢత్వం పెరుగుతుందని కొనియాడారు. ఈకార్య క్రమంలో బుల్లి గంగన్న, లోక కృష్ణారెడ్డి, మాధ స్తు రాజన్న, దేవర్తి గణేష్, నల్ల గొండ అశోక్, కుషన్ పెల్లి రాజ న్న, గంద్రత్ రమేష్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, రాజన్న, జగదీష్, బట్ట సతీష్, పవన్ నాయక్, కొడప తిరుపతి, దమ్మపాల్, కొండ గణేష్, ఉగ్గే విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# భాదిత తోటి కానిస్టేబుల్ కు చేయూత ను అందించిన బ్యాచ్ కానిస్టేబుల్లు

### మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం

### కుటుంబ సభ్యులకు అంద జేసిన ఆర్థిక సహాయం చెక్కు లు

### అనారోగ్య కారణంగా మరణిం చిన హెడ్ కానిస్టేబుల్ అత్తర్

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా 2004 ఏఆర్ బ్యాచ్ కి చెందిన అక్తర్ ఏఆర్ హెడ్ కాని స్టేబుల్ (ఎఆర్‌ఎచ్ సి) సంజయ్ నగర్, అదిలాబాద్ లో స్థిరపడ్డాడు, రెండు సంవ త్సరాల క్రితం 317 జీవో కారణంగా ఆసిఫాబాద్ జిల్లా లో విధులు నిర్వహిస్తు ఈనెల 2.1.2025 నాడు అ నారోగ్య కారణంగా మరణిం చాడు. వారి కుటుంబా నికి ఆర్థిక చేయుత ఇవ్వడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందిన 2004 సివిల్ అండ్ ఏఆర్ బ్యాచ్ ఆర్థికంగా ఆదు కునేందుకు ముందుకు వచ్చి వాళ్ళ కుటుంబా నికి రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందులో భార్య పిల్లలకు 1,50,000 ఆర్థిక చే యూత అందజేశారు. అలాగే అక్తర్ వాళ్ళ తల్లిదండ్రులకు 50,000 నగదు అందజేశారు మొత్తం 2,00,000 రూపాయలు ఆర్థిక చేయూత అందజేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి 2004 బ్యాచ్ తరపున, ఆర్ ఐ డి వెంకట్, కిషోర్, ప్రవీణ్, అజయ్, రాందాస్, ప్రకాష్, వి జయ్, రాజేశ్వర్, ధనరాజ్, స తీష్, కైలాష్ 2004 బ్యాచ్ ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యు లు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

### ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై హత్యాయత్నం కేసు నమో దు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆదిలాబాద్ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ పై మాల మహా నాడు జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న పసుల రా మ్మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. శనివారం ఓ ప్రధాన పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా శుక్రవారం మాట్లాడిన వ్యాఖ్యలు పై ఎ మ్మార్పీఎస్ తీవ్రంగా ఖండి స్తుందని అన్నారు. 30 సంవ త్సరాలుగా సామాజిక న్యా యం కోసం సమాన పంపిణీ రిజ ర్వేషన్ల కోసం, అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఎ స్సీ వర్గీకరణకు అన్ని ప్రభుత్వా లు, అన్ని కమిషన్లు, వివిధ రా జకీయ, వామపక్ష పార్టీలు, స మ స్త పౌర సమాజం, మేధావి వర్గం, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకులాలు, సైతం వర్గీకరణను సమర్థిస్తూ మద్దతిస్తున్న తీ రును గర్వించదగ్గ పోరాట స్ఫూర్తి కి, నిలువెత్తు నిద ర్శనం అని, సామాజిక ఉద్యమాలకు రథసారథిగా కొనసాగుతున్న అభినవ అంబే ద్కర్ అయిన టువంటి మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చే స్తూ కొట్టి చంపుతామని బెది రింపులకు పాల్పడుతూ ప్రకట నలు చేసిన రామ్మూర్తి పై తక్ష ణమే అత్యాయత్నం కేసు న మోదు చేయాలని, డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమాజంలో దోషిగా నిలబడ్డ మాల స్వార్థపరులైన ఇలాంటి ఇలాంటి స్వార్థ దుర్మార్గుల పై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు చేసిన వా రిలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా కార్య దర్శిలు బొల్లారపు నంద కిషో ర్, ఆరెపల్లి రాజేష్, సీనియర్ నాయ కులు సందూరి వినయ్ సాగర్, గుర్రాల ఆశన్న, టౌన్ నాయకులు పెద్దింటి సూర్యప్ర సాద్, మురళి తదితరులు పా ల్గొన్నారు.



# నూతన సాంకేతిక టెక్నాలజీతో ముందుకు దూసుకు వెళ్తున్న పోలీసులు



*నిర్మల్ అర్బన్ జనవరి 18 (ప్రజాజ్యోతి)*

శనివారం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డీజీపీ తెలంగాణ ద్వారా ఆమో దించబడిన ఈ సాక్ష ఆప్ ను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సాక్ష మొబైల్ ఆప్ కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ కి రెండు మొబైల్ ఫోన్ లతో పాటు అదనంగా 128 జిబి మైక్రో ఎస్డి కార్డు ఇచ్చారు. ఈ మొబైల్ ఫోన్ లోని ఈ సాక్ష ఆప్ ద్వారా నేరానికి సంబంధించిన సాక్ష్యాలు చెదిరిపోకుండా సాక్ష్యాలను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రికార్డు చేయొచ్చు అన్నారు. ఆ రికార్డులను ఈ సాక్ష ఆప్ ద్వార కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా నేరస్తులకు త్వరితగతిన శిక్షలు విధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ లు పాల్గొన్నారు.

# పిజి టిటిఎఫ్ రాష్ట్ర ప్రధానా కార్యదర్శిగా గణేశ్ రాథోడ్ ఏకగ్రీవ ఎన్నిక

*నార్నూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి)*



తెలంగాణా రాష్ట్రము లోనీ గిరిజన ఉపాధ్యాయా సంఘాలూ టిటిఎఫ్ టిఎస్, టిఎస్ టిటిఎఫ్ రెండూ సంఘాలూ జాతీ ఐక్యతా నూ చుపడానికి హక్కుల సాధన కు రెండూ సంఘాలు విలినం కావడం జరిగింది రెండూ సంఘాలూ కలిసి టిజి టిటి ఎఫ్ సంఘాంగా అవిర్భావం చెందింది టీజీ టిటిఎఫ్ సంఘానికి నూతనా రాష్ట్ర శాఖ ఎన్నికలు తేది 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లొ ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయేక్, ,రాష్ట్ర ప్రధానా కార్యదర్శి గణేశ్ రాథోడ్, ,వ్యవ స్థాపక అధ్యక్షులు మలోవత్, రామారావు నాయక్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలిరామ్ రాథోడ్, జాదవ్ చంద్ర కాంత్, జాదవ్ శ్రీనివాష్ ,కపిల్ జాధవ్, సలామ్ సంకర్ అరవింద్ పవార్ నిమాజీ జాదవ్, విజయ్, జాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆడే డినేష్, పవర్ లక్ష్మణ్ లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది ఈ సందర్బంగా గణేశ్ రాథోడ్ మాట్లాడుతు గిరిజన ఉపాధ్యాయు లు టిజి టిటిఎఫ్ నూ బలోపే తం చేస్తాం

# రాథోడ్ బాలి రాం కి ఘూనా సత్కారం



*నార్నూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి)*

మండలంలోని తడిహత్నూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపా ద్యాయులు గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ బాలి రాం నాయక్ టీజీటిటీఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎనికైనందుకు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుల బృందం వారిని శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం లభించి కల్పించినందుకు ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమ్ర తనజీ, పవర్ బలరాం ,జాదవ్ పరుశురాం , రాథోడ్ శ్రీనివాస్, కవన కోకిల బంకట్ లాల్ ,పవర్ విజయ్, కోడిపక సతీష్, రాథోడ్ రవీందర్, జాదవ్ సంజీవ్, వార్డాన్ దీప్ సింగ్ ,వసంత కంప్యూటర్ ఐసి టి కాంబ్లే మిలింద్ ,బోధనేతర సిబంది అమృత్ సురేష్, తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి.

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

*నిర్మల్ అర్బన్ జనవరి 18 ( ప్రజాజ్యోతి )*

ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోవు ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులను గుర్తించేందుకై గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలన్నారు. సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను సాగు చేసే భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలు నిర్వహించి అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని తెలిపారు. అర్హుల ఎంపికను ఎలాంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఉన్నతాధికారులందరూ సర్వే తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహిస్తున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 21 నుంచి గ్రామ వార్డు సభలను నిర్వహించి సమగ్ర అంతిమ లబ్ధిదారుల జాబితాను వెల్లడిస్తామని తెలిపారు. నాలుగు పథకాల ఎంపికకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి ఎప్పటికప్పుడు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డి సి ఎస్ ఓ కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాల తో విద్యార్థులలో మార్పు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*

పాఠశాలల్లో జరుగుతున్న అంటు రోగాలు, అనారోగ్యాల కారణంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రతిష్టాత్మకంగా ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంతో విద్యార్థులలో చాలా మార్పు వచ్చిందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆరోగ్య పాఠశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరం లో శనివారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో వచ్చిన మార్పులను 44 ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కి వివరించారు. ఆయా పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్టూడెంట్ చాంపియన్ లు పాల్గొన్నారు. ఆరు సూత్రాల అమలు ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత, మంగళవారం పోషకాహారం పై అవగాహన, బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు, గురువారం డ్రగ్స్ కు దూరంగా ఉండడం, శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ, శని వారం వ్యక్తిత్వ వికాసం తో పాటు మరికొన్ని ఆరోగ్య అంశాలను చేర్చి విద్యార్థులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆరు సూత్రాల అమలు లో విద్యార్థుల్లో చాలా మార్పులు వచ్చాయని, పొగాకు, గుట్కా తినడం మానివేశారని, జంక్ ఫుడ్ తీసుకోవడం లేదని, క్రమశిక్షణ తో పాటు, అరోగ్యపు అలవాట్లను పాటిస్తూ, తల్లిదండ్రుల్లో మార్పులు తీసుకువచ్చామని విద్యార్థులు తెలిపారు. ఇదే పద్ధతిలో ముందుకు వెళతామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మార్పు ఎప్పటికీ ఉండాలని, నెల రోజులపాటు పాటించి వదిలివేయవద్దని తెలిపారు. ప్రతీ రోజూ ప్రతీ పాఠశాలలో, ఉదయం ప్రార్థన సమయంలో, సాయంత్రం వేళల్లో ఆరు సూత్రాల తో పాటు యోగా నిర్వహించాలని, అన్ని పాఠశాలలు అరోగ్య పాఠశాలలు గా తీర్చిదిద్దాలని అన్నారు. ఇప్పటి వరకు 133 పాఠశాలలను రివ్యూ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యా శాఖ అధికారి ప్రణీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ ఐసిఐసిఐ బ్యాంకులో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య పై పోలీసుల విచారణ

**వివరాలను వెల్లడించిన రూరల్ సిఐ కె ఫణిదర్**

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 18, (ప్రజా జ్యోతి)*

బేల మండలం రేణుగూడ గ్రామానికి చెందిన జాదవ్ దేవరావ్ అనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఐసిఐసిఐ బ్యాంకు అదిలాబాద్ లో తన ఐదు ఎకరాల పొలాన్ని మాడిగేజ్ చేసి, కిసాన్ క్రెడిట్ మాడిగేజ్ లోన్ 3,40 ,000 రుణాన్ని తీసుకున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ రుణాన్ని చెల్లించవలసి ఉంటుంది. చివరి వడ్డీ 2024 మే నెలలో చెల్లించాడు. అక్టోబర్ లో చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేదు. దీనికై బ్యాంక్ అధికారులు ప్రతిసారి ఫోన్ చేయడంతో మనస్థాపానికి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని జాదవ్ దేవరావ్ కొడుకు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మావాల పోలీసులు ఐసిఐసిఐ బ్యాంకు వెళ్లి అక్కడ బ్యాంక్ మేనేజర్ ను, బ్యాంక్ సిబ్బంది ని విచారించగా జాదవ్ దేవరావు బ్యాంకులో రుణం తీసుకున్నది వాస్తవమేనని అయితే అతనికి వడ్డీ చెల్లించాలని బ్యాంకు నుండి గాని, సిబ్బంది నుండి గాని ఎలాంటి ఒత్తిడి తెలేదని అదే విధంగా బ్యాంకు డిఫాల్ట్ లిస్టులో కూడా అతని పేరు లేదని, అతని ఇంటికి గాని అతనికి గాని బ్యాంకు వడ్డీ కట్టవలసిందిగా ఏలాంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపారు. బ్యాంకు లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా జాదవ్ దేవరావు అనే వ్యక్తి మోనోసిల్ అనే పురుగుల మందు బాటిల్ ను ముందుగానే తీసుకొని వచ్చి బ్యాంకు బయట తాగి, తర్వాత లోపలికి వచ్చి తాగిన ట్లు రికార్డు అయినది. విచారణలో జాదవ్ దేవరావ బ్యాంక్ కి వచ్చిన తర్వాత బ్యాంక్ అధికారులతో కానీ అక్కడ సిబ్బందితో మాట్లాడినట్టుగాని, వాగ్వాదం చేసుకున్నట్లు గాని జరగలేదని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అతని భార్య కు కిడ్నీ సమస్య వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసింది. జాదవ్ దేవరావు కొడుకు ఆకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. అయితే ఇప్పటివరకు జరిగిన విచారణలో బ్యాంక్ అధికారుల ఒత్తిడి ఉన్నట్లు తేలలేదు, అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని కోణంలో పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నట్లు రూరల్ సీఐ కె. ఫణిదర్ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం కారకులపై చేసిన ఆరోపణలు నిజమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల లో మంచి ఫలితాలు సాధించాలి

**అందుకు తల్లి దండ్రులు ప్రోత్స హించాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి*



వచ్చే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అందుకు విద్యార్థులను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తన క్యాంప్ కార్యాలయం నుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు దిశా నిర్దేశం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన క్యాంప్ కార్యాలయం నుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వచ్చే నెలన్నర రోజులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించి, చదువు పైనే దృష్టిసారించేలా చూడాలని అన్నారు. ఉదయం 5.00 గంటలకు నిద్ర లేపి చదువుకోవాలని చెప్పాలని, పరీక్షలు అయ్యేంతవరకు వేరే పని చెప్ప కూడదని, ఇంట్లో పనులు, వేరే ఇతర పనులు చెప్పకుండా కేవలం చదువు పైనే దృష్టి కేంద్రీకరించేలా చూడాలని, టివి, మొబైల్ చూడనివ్వకూడదని తెలిపారు. విద్యార్థులు ఇంట్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, దీనివల్ల ప్రశాంతంగా చదువుకొని పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి బాసర ఐఐటి లో సీట్లు సాధించవచ్చని, భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, అందుకు తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మీ పాప, బాబు ఎలా చదువుతున్నారు ? బాగా చదువుతారా ? ఇంట్లో ఎలా ఉంటారు ? తదితర అడిగి తెలుసుకొని విద్యార్థులు బాగా చదివేందుకు మీవంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. టెలికాన్ఫరెన్స్ లో పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు 4045 మంది పాల్గొన్నారని, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పదవతరగతి విద్యార్థుల వివరాలు, సిలబస్ వివరాలు, వేకప్ కాల్స్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని జిల్లా కలెక్టర్ స్వయంగా తానూ ఉదయం 5 గంటల లేచి 7 గంటల వరకు చదివి పాఠశాలకు వెళ్లేదని క్రమ బద్ధంగా పాఠ్యాంశాలను నేర్చుకొని ఈ రోజు మీ ముందు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నానని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివించాలని పదవతరగతి లో మంచి ఫలితాలు సాధించి బాసర ఐఐటి కళాశాలలో సీట్లు సంపాదించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, డీసీబీ సెక్రటరీ గజేందర్, ఆరోగ్య పాఠశాల అనుసంధాన కర్త అజయ్, విద్యార్థులు తల్లిందండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు డీప్ సద్వినియోగం చేసుకోవాలి

*నిర్మల్ అర్బన్ జనవరి 18 ( ప్రజాజ్యోతి )*



నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనలో డీట్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ జిల్లా కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ కల్పనకై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీట్ యాప్ లో కళాశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు ఈ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. డైట్ యాప్ లో తమ విద్యార్హతలతో పేరును నమోదు చేసుకోవడం ద్వారా వివిధ ప్రైవేటు కంపెనీలు, పరిశ్రమలు వారికి అవసరమయ్యే ఉద్యోగులను నియమించుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులు కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఈ యాప్ లో తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. నిరుద్యోగులు ఇచ్చిన సమాచారం క్రోడీకరించుకొని యాప్ లో ఆన్లైన్ రెస్యూమేను పొందుపరుస్తుందని తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా కంపెనీలు నిరుద్యోగుల్ని సంప్రదిస్తాయని తెలిపారు. ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా నైపుణ్యానికి తగ్గ వేతనం లభిస్తుందన్నారు. పలు కంపెనీలో ఖాళీలను డీట్ యాప్ లో పొందుపరుస్తాయని తెలిపారు. డీట్ యాప్ నిరుద్యోగులకు కంపెనీలకు మధ్య వారధిలా పని చేస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులు పారదర్శకంగా తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని పొందవచ్చు అన్నారు. నిరుద్యోగులకు అప్రెంటిస్, ఇంటర్న్ షిప్ ల సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తుంది అన్నారు. ఇప్పటివరకు ఈ యాప్ లో నమోదు చేసుకున్న జిల్లా నిరుద్యోగుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాకు చెందిన ప్రజలు అనధికారిక ఏజెంట్ల ద్వారా ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్ళినట్లయితే వారి వివరాలను వారి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కార్మిక శాఖ కార్యాలయంలో వారి ఆధార్ కార్డుతో రేపటి నుంచి 26 వ తేదీ లోపు సంప్రదించి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9866072044 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సిపిఓ జీవరత్నం, మెప్మా పిడి సుభాష్, జిల్లా కార్మిక అధికారి ముత్యం రెడ్డి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామానికి అన్నగా అండ గా ఉంటా

**త్వరలో ధర్బాతాండ గ్రామాని కి బీటీ రోడ్డు**

**గల్లీ గల్లీల్లో సీసీ రోడ్లు ఉండేలా చర్యలు**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నూతన అంగన్ వాడి భవన నిర్మాణానికి భూమి పూజ**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*





బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఒక అన్న గా అండగా ఉంటానని, ప్రతి గ్రామంలో గల్లి గల్లికి సిసిరోడ్లు ఉండేలా చర్యలు చేపడతామని, త్వరలో నేరడిగొండ మండల పరిధి లోని ధర్బాతాండ గ్రా మానికి సిసి రోడ్డును కూడా నిర్మిస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. నేర డిగొండ మండలంలోని దర్బా తాండ గ్రామంలో రూ 12 లక్ష ల వ్యయంతో చేపట్ట నున్న నూతన అంగన్ వాడి భవన నిర్మా ణానికి శని వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతిథిగా హాజరయి భూమి పూజ చేసి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా గ్రా మానికి వచ్చిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి తాండ వాసు లు ఘనంగా స్వాగతం పలికా రు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి సైతం రూ 5 లక్షల వ్యయం తో పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రా మస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్దే ద్యేయంగా గ్రామ ప ర్యటనలు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రామ పర్య టనలు చేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇదే మం డల వాసిగా ఎలాంటి ఇబ్బం దులు ఉన్న అన్నగా భావించి సమస్యలు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

# 22 న ఆదిలాబాద్ లో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ

**మందకృష్ణ మాదిగ రాక**

**భారీ సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి**

**ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*




ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వంతో తాడోపేడో తెలుసు కోవడం కో సం హైదరాబాదులో నిర్వహిం చ తలపెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం కోసం ఈనెల 22 న ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సభ ని ర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జి ల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ తెలిపారు. శని వారం జిల్లా కేం ద్రంలోని స్థానిక ప్రింట్ మీడి యా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఈ నెల 22న మ ధ్యాహ్నం రెండు గంటలకు జి ల్లా కేంద్రంలోని ఎస్ టియు భ వనంలో జరిగే సన్నాహక సభ కు ముఖ్య అతిథిగా వస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. 30ఏళ్ల పోరాటానికి, సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును అమలు చేసుకోవడం కోసం, ఎస్సీ వర్గీ కరణను ఇంకా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వర్గీకరణ వ్య తిరేక ద్రోహులకు బుద్ధి చెప్ప డం కోసం ఫిబ్రవరి 7న హైదరా బాదులో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల భారీ ప్రదర్శనను జయప్రదం చేయడం కోసం జిల్లాల వారీగా చేపట్టిన పర్యటనలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాకు మందకృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు. సభను జయప్రదం చేయడం కోసం అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, మాదిగ, మాదిగ ఉ పకులాల ప్రజలందరూ, ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్న, వర్గీ కరణ అనుకూల వాదులు, ప్ర జాస్వామ్యవాదులు అధిక సం ఖ్యలో తరలి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని ఈ సం దర్భంగా ఎమ్మార్పీఎస్ అదిలా బాద్ జిల్లా కమిటీ తరపున పి లు పునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జి ల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగతో పాటు, ఉపాధ్యక్షు లు గైక్వాడ్ సూర్యకాంత్ మాది గ, సీనియర్ నాయకులు ఇండ్ల సందూరి వినయ్ సాగర్, టౌన్ నాయకులు ఆరెపల్లి రాజేష్, పెద్దింటి సూర్యప్రసాద్ మాదిగ, మురళి, ఆదిలాబాద్ రూరల్ మండలం ఇన్చార్జి తరుడి శంకర్, దీపక్, జైసింగ్ జివారీ, తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో నాయిని సుద ర్శన్

**అదిష్టానం పరిశీలనలో నాయి ని పేరు**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, ప్రముఖ రైతు నాయకు డు నాయని సుదర్శన్ ఆదిలా బాద్ మార్కెట్ కమిటీ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా నాయిని సుదర్శన్ పేరును పరి శీలిస్తున్నట్లు సమాచారం. సాధారణ వ్యవసాయం కుటుం బంనుంచి వచ్చిన నాయిని సు దర్శన్ బోథ్ అసెంబ్లీ నియోజ కవర్గం లోని అదిలాబాద్ మా ర్కెట్ కమిటీ పరిధిలోని తాంసి మండలం మారుమూల కప్పర్ల గ్రామానికి చెందిన వారు. సా మాజిక సేవ చేయడంలో ఆయన కుటుంబం అన్నిరకాలు గా ముందుంటుంది. ప్రాథమిక విద్య స్వగ్రామంలో చదివారు. పై చదువులు ఆదిలాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ సభ్యులుగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, విశ్వబ్రాహ్మణ సంఘం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన 1990 నుండి కాంగ్రెస్ పార్టీలో సామా న్య కార్యకర్తగా పని చేస్తున్నారు. తాంసి మండల ఎంపిపి, జడ్.పిటిసి సభ్యులు అయిన కొడాల నారాయణతో రాజకీయంగా ప్రవేశం చేసిన సుదర్శన్ గతంలో మంత్రిగా, శాసనసభ్యులుగా ఉన్న దివంగత సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చిల్కూరి రామచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చే స్తునే ఉన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి, దడువాయి సంఘంలో ఆది లాబాద్ టౌన్ ప్రసిడెంట్ గా గ త 7 సంవత్సరాలుగా, ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లా దడువాయి సంఘం అధ్యక్షునిగా 11 సంవ త్సరాలు, రాష్ట్ర కమిటీలో ఉ పాధ్యక్షునిగా కొనసాగుతున్నారు. దడువాయిగా గత 31 సం వత్సరాల నుండి పనిచేస్తున్నారు. సుదర్శన్ తనకున్న వ్యవసాయ పనులు చేసుకుంటూనే ఒ క రైతుగా కొనసాగుతూ రై తు సమస్యల పట్ల పూర్తి అవ గాహన ఉంది. ఈ మేరకు ఆ యన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. అన్ని విధాల వ్యవసాయదారుల స మస్యలు పూర్తి అవగాహన ఒ క రైతుగా, ఒక దడువాయిగా, ఒక రైతు నాయకునిగా, రైతు ల గురించి పూర్తి అవగాహన ఉన్న సుదర్శన్ ఆదిలాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి ని ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధి ష్టానానికి విన్నవించినట్లు తెలిసింది. గత సంవత్సర కాలంగా ఖాళీగా ఉన్న ఆదిలాబాద్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అధిష్టానం భర్తీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోం ది. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మార్కెట్ పద వులను దశల వారీగా అధిష్టా నం భర్తీ చేస్తుంది. అదిలాబాద్ జిల్లాలో కూడా సర్వసా ధార ణంగా ఆదిలాబాద్ మినహ మిగతా అన్ని మార్కెట్ పదవు ల భర్తీ పూర్తయ్యాయి. అదిలా బాద్ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని కూడా త్వరలోనే ని య మించనున్నట్లు తెలుస్తోం ది. అయితే అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అధిష్టానం ఈ నాయిని సుదర్శ న్ పేరును పరిగణలోకి తీసు కొని పరిశీలిస్తున్నట్లు సమాచా రం. ఈ ప్రాంత రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా సుద ర్శన్ పేరును అదిష్టానం ముం దు ప్రాస్తావిస్తున్నట్లు తెలుస్తోం ది.



# చేపల వేటలో జాలరి మృతి



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 18, (ప్రజా జ్యోతి)*

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మం డలం పార్ది(కె), రామాయి గ్రా మాల మీదుగా ప్రవహించే సా త్నాల వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలకు చిక్కి మత్స్యకారుడు మృతి చెందాడు. రామాయి గ్రామాని కి చెందిన తోప్రే అనిల్ (34) గత రాత్రి చేపల వేటకు వెళ్లా డు. తిరిగి ఇంటికి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు వె తకగా శనివారం ఉదయం వా గులో మృతదేహం కనిపించిం ది. జైనథ్ పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

# కాలనీలో కల్వర్టు కష్టాలకు చెక్

**–కల్వర్టు సరిగా లేక కాలనీవాసుల తీవ్ర ఇబ్బందులు**

**–కాలనీవాసుల కల్వర్టు దారి కష్టాలు**

**–చట్ల ఉమేష్ దృష్టికి సమస్య**

**–పరిష్కారం చూపిన సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్**

**–నేనున్నాను అంటూ అండ**

**–బోథ్ లోని కాలనీల సమస్యల పరిష్కారానికి పెద్దదిక్కు ఉమేష్**

**–సామాజిక కార్యకర్త సేవకు సలాం**



*బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి)*

బోథ్ మండల కేంద్రంలోని పదో వార్డులో ఉన్న కల్వర్టు అస్తవ్యస్తంగా తయారై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీవాసులు. దీంతో శనివారం కాలనీవాసులు సమస్యను సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లడంతో నేనున్నానంటూ మానవతా దృక్పథంతో తాత్కాలికంగా కల్వర్టు పనులను పూర్తి చేయించి ప్రయాణానికి మార్గం సుగమం చేశారు. ఈ క్రమంలో కల్వర్టు దారి కష్టాలు తొలగించినందుకు కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ముఖ్యంగా బోథ్ పట్టణంలోని ఏ కాలనీ సమస్యపరంగా అయినా తన దృష్టికి తీసుకెళ్లగానే ప్రత్యేక చొరవ తీసుకొని తన సొంత డబ్బులతో సామాజిక స్పృహతో సమస్యల పరిష్కార విషయంలో ఎంతగానో కృషి చేస్తు అందరి మనాలను పొందుతున్నారు. అంతేకాకుండా వీలైనంత మటుకు తన వంతుగా స్థానికంగా ఉన్నటువంటి సామాజికంగా సమస్యలను పరిష్కరించడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు. ఇలా సామాజిక సేవకు పట్టణంలోని పలు కాలనీవాసులు గ్రామస్తులు ఆయన సేవను కొనియాడుతూ శభాష్ చట్ల ఉమేష్ అంటూ భుజం తట్టి ప్రోత్సహించడమే కాకుండా ఆయన మానవత్వ మంచి మనసుకు ప్రశంసిస్తున్నారు.

